Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శనివారం, 01 జూన్ 2024 , పేజీలు : 03

## మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ఉర్దొండ వనిత ఏకగ్రీవం



**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే 31:**
గత నెల 15 న వైస్ చైర్ పర్సన్ ఇందుప్రియ చైర్ పర్సన్ గా ఎన్నికైన నేపథ్యంలో ఖాళీ అయిన వైస్ చైర్ పర్సన్ పోస్టుకు ఎన్నికలు నిర్వహించుటకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ ఖరారు చేయగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆథరైజ్డ్ అధికారికి ఆర్డీఓ రంగనాథ్ ను నియమించింది. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్.డి.ఓ. రంగనాథ్ రావు అధ్యక్షతన నూతన వైస్ చైర్ పర్సన్ కొరకు జరిగిన మునిసిపల్ ప్రత్యేక సమావేశంలో 10 వ వార్డుకు చెందిన ఉర్దొండ వనిత ఏకగ్రీవంగా ఎన్నికైందని ఆర్.డి.ఓ. ప్రకటించారు. కామారెడ్డి పట్టణంలో 49 మునిసిపల్ వార్డులు, ఒక ఎక్స్-అఫిషియో సభ్యులైన ఎమ్మెల్యే తో కలిపి మొత్తం 50 మంది సభ్యులకు గాను కోరం కు 26 మంది సభ్యులు కావలసి ఉండగా 30 మంది కౌన్సిలర్లు హాజరయ్యారని ఆయన తెలిపారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ నుండి సీల్డ్ కవర్ లో ఉర్దొండ వనిత పేరు వచ్చిందని, వైస్ ఛైర్పర్సన్ పోటీకి ఎవరు లేనందున ఉర్దొండ వనిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తూ డిక్లరేషన్ ఇచ్చిన అనంతరం ప్రమాణం చేయించారు. వనిత దైవం మీద ప్రమాణం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ సుజాత, మునిసిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, వివిధ వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన మండల పంచాయతీ అధికారి

**మాచారెడ్డి, మే 31, సూర్య మేజర్ న్యూస్ :**
మాచారెడ్డి మండలంలోని ఈసాయిపేట గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులను శుక్రవారం మండల పంచాయతీ అధికారి ప్రభాకర్ చారి తనిఖీ చేశారు. అనంతరం వైకుంఠ ధామాలను డంపింగ్ యార్డ్ ఉపాధి పనులను పరిశీలించారు. తడి పొడి చెత్తను వేరు చేయాలని నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.



## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు పై సమీక్ష కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, మే 31:**
జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు నిరాడంబరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అవతరణ దినోత్సవ వేడుకలను నిరాడంబరంగా నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్కరిని వేడుకల్లో భాగస్వాములను చేయాలన్నారు. గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగిసినందున ప్రత్యేకాధికారులు పతాకావిష్కరణ చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు లేకుండా చూడాలన్నారు. ఒక్క కలెక్టరేట్ మినహా అంతటా ఉదయం 9 గంటల లోపు పతాకావిష్కరణ జరగాలన్నారు. కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ఉదయం 8.30 గంటలకు జిల్లా కలెక్టర్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం సరిగ్గా 9.00 గంటలకు కలెక్టరేట్ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ గావిస్తారన్నారు. పిమ్మట పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి కలెక్టర్ ప్రసంగిస్తారని ఆయన చెప్పారు. అమరవీరుల స్థూపం, కలెక్టరేట్ లోని దయాన్ వద్ద అందమైన పూలతో, జూన్ 1,2 తేదీలలో కలెక్టరేట్ ను మూడు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. అవార్డుల ప్రధానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉండవని స్పష్టం చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున అగ్ని ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ రావు, డిఎస్పీ యాకుబ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్, జిల్లా అధికారులు దయానంద్, వరదారెడ్డి, భాగ్యలక్ష్మి, కోటేశ్వర్లు, రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ అమలు చేస్తాం

### జిల్లా కలెక్టర్ విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ

**బిక్కనూర్, మే 31, సూర్య మెజర్ న్యూస్:**
ఎరువులు విత్తనాలు,పెస్టిసైడ్స్ దుకాణాదారులు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో సీడ్స్,పెస్టిసైడ్స్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా షాపులలో ఉన్న విత్తనాలను పరిశీలించారు. రైతులకు అమ్మిన విత్తనాలకు సంబంధించిన రసీదు బుక్కులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద ఎరువులు విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన రసీదును పంటలు చేతికి వచ్చేంత వరకు భద్ర పరుచుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక సింగిల్ విండో సొసైటీ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ రైతుల కోసం ఉన్న పచ్చిరొట్ట విత్తనాలు, జీలుగా, జనుము విత్తనాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఎక్కడ విత్తనాల కొరత లేదని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని రైతువేదిక లో పర్మిట్ ఇష్యూ , బిల్ జనరేషన్ తీరును పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, ఏ డి ఏ అపర్ణ, మండల వ్యవసాయ అధికారిని రాధా, వ్యవసాయ అధికారులున్నారు.



# పక్షవాత రోగి కుటుంబ సభ్యులకు ఆలన పథకం పై

## అవగాహన కల్పించిన కౌన్సిలర్ బూమ్ గారి రాము




ఎల్లారెడ్డి, మే 31, సూర్య మేజర్ న్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని 11 వ వార్డ్లోని లింగారెడ్డిపేట్ గ్రామానికి చెందిన మధునాల మల్లయ్య కు మూడు రోజుల క్రితం పక్షవాతం రావడం తో కాళ్ళు, చేతులు పనిచేయడం లేదు, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వెళ్లకుండా ఇంట్లోనే చెట్ల మందులు వాడుతున్నారు. ఇది తెలుసుకున్న కౌన్సిలర్ భూంగారి రాము పల్లె దవాఖాన కు సంబంధించిన డాక్టర్ శివ కుమార్ తో కలసి పక్షవాతంతో బాధపడుతున్న రోగి కుటుంబ సభ్యుల వద్దకు శుక్ర వారం వెళ్లి ఆలన స్కీమ్ గురించి వివరించారు. ఈ సందర్భంగా భూమ్ గారి రాము మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాళ్ళను ఆ పథకం చాలా మంది మారుమూల పల్లెలో ఉంటున్న ప్రజానీకానికి తెలియడం లేదని, ఈ పల్లె దవఖానాలు ఏర్పాటు చేశారు పల్లెల్లో నివసించే ప్రజలకు ఏవైనా రోగాలు పక్షవాతం, టీభి, మలేరియా, టైఫాయిడ్ అలాంటి దీర్ఘకాలిక రోగాలకు జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో ప్రత్యేకమైన చికిత్సలు చేస్తుంటారు. చికిత్సలు పొందుతున్న రోగికి వారి వెంట ఉండే ఒక రోగి బంధువుకు 15 రోజుల నుంచి నెల రోజులపాటు ఉచితంగా చికిత్సలు చేస్తూ వారికి భోజన సదుపాయము పడక సదుపాయము ఏర్పాటు చేస్తారు. అలాగే రోగికి ఫిజియోథెరపీ అంటే వ్యాయామము సంబంధించిన డాక్టర్ కూడా ఉంటారు వీరి ఆధ్వర్యంలో రోగులకు చికిత్సలు చేస్తుంటారు. పక్షవాతం గాని టైఫాయిడ్ కానీ అనేక దీర్ఘకాలిక రోగాలకు ఆలనా పథకం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రత్యేక వాహనంలో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ఉచితంగానే వాహనంలో తీసుకెళ్తారు. చికిత్స అనంతరం రోగిని మళ్లీ అదే వాహనంలో ఇంటికి చేరుస్తారు. ఇది ప్రతి పల్లెలో తెలియాలి ప్రజలకు చాలామంది పక్షవాతంతో కానీ కాళ్లు చేతులు విరిగి ఇంట్లో చెట్ల వైద్యాలు వాడుతూ ఇంట్లో కూర్చుండి తమలపాము బాధపడుతున్న రోగులకు ఇదొక చక్కని అవకాశం ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఇది విన్న ఆ రోగికి సంబంధించిన బంధువులు వెంటనే జిల్లా కేంద్ర ఆస్పత్రికి తీసుకెళ్లాలని కోరారు ఇలా ప్రతి ఒక్కరికి పల్లెలో ఉండే వారికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిన అవశ్యకత పై అవగాహన కల్పించిన అనంతరం పక్ష వతా రోగిని అంబులెన్సులో జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆరోగ్యం తో పాటు కుటుంబ సంక్షేమ శాఖ సేవలను ప్రతి ఒక్కరు ఉపోయోగించుకోవలనీ కోరారు ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



# డిసిసిబి చైర్మన్ ను సన్మానించిన డిసిసి ఉపాధ్యక్షుడు

బిక్కనూర్, మే 31, సూర్య మేజర్ న్యూస్:

ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని గ్రామాలలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నయీమ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మమ్మదీ ఇలియాస్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్లు లింగాల కిష్ట గౌడ్, గోండ్ల సిద్ధిరాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, నాయకులు సుదర్శన్ తదితరులు ఉన్నారు.



# ఏదిగే నాయకుల పై బురద చల్లడం వారికి వెన్న తో పెట్టిన విద్య...

- **ఆరోపణలు రుజువు చేయకుంటే పరువు నష్టం దావా వేస్తాం..!**
- **ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా**

ఎల్లారెడ్డి,31మే, సూర్య మేజర్ న్యూస్ :

ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ సిబ్బంది నుండి డబ్బులు వసూలు చేసినట్టు వైస్ ఎంపీపీ పెద్ద ఎడ్ల నర్సింలు చేసిన ఆరోపణలు నిజం లేదని తమపై వచ్చిన ఆరోపణలకు రుజువు చూపించాలని లేనిపక్షంలో అతనిపై పరువు దావా నష్టం వేస్తామని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమసాయిబాబా, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, పి ఏ సి ఎస్ డైరెక్టర్ నాగం గోపికృష్ణ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని ముత్యపురాఘవులు కళ్యాణమండపం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కురుమ సాయిబాబా మాట్లాడుతు. నేను అర్ధరాత్రి 11గంటలకు మద్యం తాగి ఆసుపత్రికి వెళ్తున్నానని నా పై ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. నేను మాంసాహారం మద్యం తాగనని ఎల్లారెడ్డి ప్రజలకు తెలుసునని ఆయన అన్నారు. మేము అర్ధరాత్రి ఆసుపత్రికి వెళ్లి ఆసుపత్రిలో అర్ధ నగ్నంగా ఉన్నామని ఆరోపణలు చేస్తున్నారని వారన్నారు. మేము ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వద్ద డబ్బులు తీసుకున్నామని ఆరోపణలు చేస్తున్నారని, ఏవైనా వాస్తవాలు ఆధారాలు ఉంటే రుజువు చేయాలని ఆయన అన్నారు. తమపై వచ్చిన ఆరోపణలలో ఎలాంటి వాస్తవం నిజం లేదని ఆయన ఖండించారు.



# రైతులు విత్తనాలు కొనే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి

సదాశివనగర్, మే 31, సూర్య మేజర్ న్యూస్ :

రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులకు ఏఈవోలు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మొదటికే మోసం వస్తుందని నకిలీ, కల్తీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన విత్తనాలను, మరియు క్రిమి సంహారక మందులు, ఎరువులు కొనుగోలు చెసే సమయంలో గడువు తేదీ, విత్తనాలరకం తదితర వివరాలను గమనించాలని అన్నారు. వ్యవసాయశాఖ లైసెన్స్ పొందిన డీలరు నుంచే రైతులు విత్తనాలు కోనుగోలు చేయాలి. సీల్ సరిగ్గా ఉన్న బస్తాలను, ధ్రువీకరణ పత్రం (ట్యాగ్) ఉన్న వాటిని ఎంపిక చేసుకోవాలి. బస్తా ప్యాకెట్‌పై గడువు తేదీ, రకం పేరు, లాట్ నంబర్లను గమనించాలి. కొనుగోలు బిల్లుతో పాటు నెంబర్, విత్తనరకం, గడువు తేదీ ఉండేలా డీలర్ సంతకంతో కూడిన రసీదు పొందాలి. రైతు సంతకం కూడా బిల్లుపై ఉండేలా చూసుకోవాలి. ప్రైవేటు విత్తన సంస్థలు చేసే ప్రచారానికి ఆకర్షితులై విత్తనాలు కొనుగోలు చేయరాదు. విత్తనాన్ని ఎంచుకునే ముందు వ్యవసాయ అధికారి, శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలి. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసిన విత్తనాలుంటే వాటిని తీసుకోవడం ఉత్తమమని అన్నారు. ఎరువులను లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే కొనాలి. కొనుగోలు చేసిన ఎరువులకు సంబంధించి సరైన బిల్లులు పొందాలి. డీలర్ బుక్‌లో రైతువిధిగా సంతకం చేయాలి. మిషన్‌కుట్టు ఉన్న ఎరువు బస్తాలు మాత్రమే కొనాలి. సీసంతో సీల్ ఉందో లేదో నిశితంగా పరిశీలించాలి. బస్తాపై ప్రామాణిక పోషకాలు, ఉత్పత్తిదారుల వివరాలు ఉండాలి. కొనుగోలు చేసిన ఎరువులు విషయంలో ఏదైనా అనుమానం వస్తే వెంటనే వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.



## పదవి విరమణ పొందిన పోల్కంపేట్ ఉద్యోగి

**లింగంపేట్, మే 31, సూర్య మేజర్ న్యూస్ :**
లింగంపేట మండలంలోని పోల్కంపేట గ్రామానికి చెందిన దూరిశెట్టి భాగయ్య అటెండర్ గా విధులు నిర్వహిస్తూ శుక్రవారం పదవి విరమణ పొందారు. గత 30 సంవత్సరాలుగా పీటీఎఫ్ కాంట్రాక్ట్ స్వీపర్గా విధులు నిర్వహించి గ్రామ ప్రజల మన్ననలు పొందారు. మూడున్నర సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఉద్యోగిగా నియామకమై బదిలీపై పిట్లం మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు. పిట్లం మండల అభివృద్ధి అధికారి కమలాకర్ కార్యాలయ సిబ్బంది దూరుశెట్టి బాగయ్య, అతని సతీమణి దూరిశెట్టి రాణిలకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు.



## సేంద్రియ ఎరువుల ద్వారా అధిక దిగుబడులు: ఎంపీడీవో

**బికనూర్, మే 31, సూర్య మేజర్ న్యూస్:**
సేంద్రియ ఎరువుల ద్వారా అధిక దిగుబడులు వస్తాయని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ చెప్పారు. శుక్రవారం మండలంలోని అంతంపల్లి కంపోస్ట్ షెడ్డు ద్వారా తయారుచేసిన ఎరువులను ఎంపీటీసీ సంజీవరెడ్డికి విక్రయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని తడి పొడి చెత్తను కంపోస్ట్ షెడ్డు ద్వారా ఎరువులను తయారు చేసి రైతులకు విక్రయించడం ద్వారా ఇటు గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుందని, రైతులకు లాభం కలుగుతుందని అన్నారు. అనంతరం లక్ష్మీ దేవుని పల్లిలో అమ్మ ఆదర్శ పథకం కింద చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏ ఈ సోహెల్, అంతంపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి స్నేహ ఉన్నారు.



## నేడు విద్యుత్ అంతరాయకు సహకరించాలి

### విద్యుత్ శాఖ ఏఈ లింగంపేట్

**లింగంపేట్ మే,31 సూర్య,మేజర్ న్యూస్**
లింగంపేట్ మండలంలోని పలు గ్రామాల్లో నేడు విద్యుత్ అంతరాయంకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని లింగంపేట్ విద్యుత్ శాఖ ఏఈ సాయినాథ్ పేర్కొన్నారు. శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంటు అంతరాయం ఉంటుందన్నారు.లింగంపేట్ సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ వరకు చేయడం వలన లింగంపేట్ టౌన్,మోతె,పోతాయిపల్లి,ఐలాపూర్ 33/11 కెవి సబ్స్టేషన్లో విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.

# సంగీత్ బార్ బీర్ లో చేత్తా చేదారం..!

- సంగీత్ బార్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మందు బాబులు
- వెంటనే సంగీత్ బార్ ను సీజ్ చేయాలని డిమాండ్.



**ఎల్లారెడ్డి, 31మే, సూర్య మేజర్ న్యూస్ :**
ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని సంగీత బార్ అండ్ రెస్టారెంట్ లోని బీర్ లలో చెత్తాచెదారం వస్తుందంటూ శుక్రవారం కస్టమర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డి మండలం అన్నసాగర్ చెందిన ఇద్దరు వ్యక్తులు ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని సంగీత బార్ అండ్ రెస్టారెంట్ కు మద్యం సేవించడానికి వెళ్లారు. ఈ క్రమంలో బార్ లో బీర్ లు ఆర్డర్ చేసి మద్యం సేవిస్తుండగా బీర్ లో చెత్త చెదరం ఉన్నట్టు గుర్తించి బార్ నిర్వాహకులను నిలదీశారు. పోలీసులకు సమాచారం ఇచ్చి బార్ ని మూసివేయాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కస్టమర్ తో మాట్లాడి చెత్తతో ఉన్న బీర్ ని గుర్తించి బార్ నిర్వాహకుల పై సంబంధిత శాఖ అధికారులకు నివేదికను సమర్పిస్తామని తెలిపారు. బార్ నిర్వాహకులు పర్యవేక్షణ లేకుండా వ్యవహరిస్తున్నారని పలువురు కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఇదే సంగీత్ బార్ లో ఇలాంటి సంఘటనలు పునరావృతమయ్యాయని ఇకపై కాకుండా చర్యలు తీసుకోవాలని కస్టమర్లు ఎక్సైజ్ ఉన్నతాధికారులకు పోలీసులకు డిమాండ్ చేస్తున్నారు.




## సైబర్ నేరాలపై అవగాహన..

**రాజంపేట, మే 31, సూర్య మేజర్ న్యూస్ :**
రాజంపేట మండల కేంద్రంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోన్లో ఓటీపీ చెప్పవద్దని ఏఎస్ఐ గంగిరెడ్డి అన్నారు. మీకు బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నాము డబ్బులు మీ అకౌంట్లో జమవుతాయి ఓటిపి చెప్పండి అని కాల్ చేసిన వారికి ఓటీపీలు ఆధార్ కార్డు నెంబర్ చెప్పవద్దని పోలీసులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరోపణలు రుజువు చేయకుంటే పరువు నష్టం దావా వేస్తాం

**లింగంపేట్ మే,31 సూర్య, మేజర్ న్యూస్**
ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా పై వచ్చిన ఆరోపణలు నిజం కాదని లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్ అన్నారు.ఆయన శుక్రవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ సిబ్బంది నుండి ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు సాయిబాబా డబ్బులు వసూలు చేసినట్టు ఎల్లారెడ్డి వైస్ ఎంపీపీ నరసింహులు చేసిన ఆరోపణల అవాస్తవ మన్నారు. సాయిబాబా పై వచ్చిన ఆరోపణలను రుజువు చేయాలని లేనిపక్షంలో ఎంపీపీ నరసింహులు పై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

## దరఖాస్తులు చేసుకొనగలరు దివ్యాంగుల సంక్షేమ అధికారి బావయ్య

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్ మే 31:**
బ్యాటరీ ట్రై సైకిళ్ళ రిపేరింగ్ పై శిక్షణ ఇచ్చుటకు మెకానిక్ రిపేరింగ్ లో అనుభవం గల దివ్యాంగుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమాధికారి బావయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఇద్దరు దివ్యాంగులకు శిక్షణ ఇవ్వడంతోపాటు వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం క్రింద ఋణం అందిస్తామని ఆయన తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు జూన్ 3 న సాయంత్రం లోగా కలెక్టరేట్ లోని 31 గదిలో గల జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు కార్యాలయ పనివేళల్లో అధికారులను సంప్రదించవచ్చని బావయ్య తెలిపారు.



## మున్సిపల్ వైస్ ఛైర్మన్ ను సన్మానించిన నాయకులు

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, మే 31 :**
కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికైన వనితను జిల్లా కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమెను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ పున్న రాజేశ్వర్, రవి ఉన్నారు.

